# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV
www.MHRtv.com

మెదక్ | సంపుటి: 18 సంచిక: 24 | బుధవారం, 09 అక్టోబర్ 2024 | పేజీలు: 06 | వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com


## హర్యానాలో బీజేపీ.. జమ్ములో కాంగ్రెస్ కూటమి

ముగిసిన రెండు రాష్ట్రాల ఓట్ల లెక్కింపు

హర్యానాలో బీజేపీ హ్యాట్రిక్ విజయం

జమ్ముకశ్మీర్‌లో బీజేపీకి ఆశాభంగం



**ప్రజాస్వరం, నేషనల్ బ్యూరో :**

హర్యానా, జమ్మూకశ్మీర్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు పూర్తయింది. హర్యానాలో బీజేపీ హ్యాట్రిక్ విజయం సాధించగా.. జమ్మూ కశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ కూటమి గెలుపొందింది. హర్యానాలో ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్‌కు అనుకూలంగా రాగా.. మంగళవారం ఓట్ల లెక్కింపు ట్రెండ్స్ పూర్తి విరుద్ధంగా వచ్చాయి. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తల్లకిందులు చేస్తూ బీజేపీ వరుసగా మూడోసారి హర్యానా పీఠం చేజిక్కించుకుంది. మొత్తం 90 స్థానాలకు గాను కమలం 48 స్థానాల్లో వికసించింది. హర్యానాలో

మిగతా 2లో..

## సుపరిపాలన రాజకీయాలు గెలిచాయి

హర్యానా ప్రజలకు నా అభినందనలు

జమ్ముకశ్మీర్‌లో బీజేపీ పనితీరు గర్వంగా ఉంది


గతంతో పోల్చితే బీజేపీకి ఓట్ల శాతం పెరిగింది

బీజేపీ హెడ్ క్వార్టర్స్ సభలో ప్రధాని మోదీ

**ప్రజాస్వరం, నేషనల్ బ్యూరో :**

ఎగ్జిట్ పోల్ అంచనాలు తప్పని నిరూపిస్తూ హర్యానా అసెంబ్లీలో బీజేపీ మెజారిటీతో గెలుపొందింది. దీంతో భారతీయ జనతా పార్టీలో పండగ వాతావరణం నెలకొంది. ఢిల్లీ బీజేపీ ప్రధాన కార్యాలయం వద్ద కార్యకర్తలు సంబురాలు జరుపుకుంటున్నారు. అలాగే దేశవ్యాప్తంగా బీజేపీ కార్యకర్తల్లో ఆనందం వెల్లివిరిసింది. ఈ క్రమంలో హర్యానా ప్రజలకు, కార్మికులకు ప్రధాని అభినందనలు తెలిపారు. మోడీ హర్యానాకు హృదయపూర్వక కృతజ్ఞతలు అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. 'భారతీయ జనతా పార్టీకి మరోసారి స్పష్టమైన మెజారిటీని అందించి

మిగతా 2లో..





## 2029లో బీజేపీ, కాంగ్రెస్‌కి మేజిక్ ఫిగర్ దక్కదు

- కేంద్ర ప్రభుత్వంలో ప్రాంతీయ పార్టీలే కీలకమవుతాయ్
- కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లలో కాంగ్రెస్ గ్యారెంటీలతో మోసం చేసింది
- హర్యానా ప్రజలు కాంగ్రెస్ అబద్ధపు హామీలను విశ్వసించలేదన్న
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

02

## పొలం బాట పట్టాలి

**విద్యుత్ సమస్య తలెత్తకుండా చూడాలి**

పొలాల్లో స్థంబాలు ఒరిగిపోకుండా చూడాలి

ప్రజల ప్రాణాలు కూడా చాలా ముఖ్యం

విద్యుత్ సిబ్బంది, అధికారులకు ఆదేశం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమర్క



**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :**

ఒక్క నిమిషం కూడా పవర్ పోకుండా చూస్తున్నామని, రైతులకి సోలార్ సిస్టం కూడా అందించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో కరెంట్ పాత్ర చాలా ముఖ్యమైనదని,

మిగతా 2లో..



02

### రాజకీయ దురుద్దేశంతోనే మంత్రి సురేఖ అనుచిత వ్యాఖ్యలు

- మా కుటుంబ పరువు, మర్యాదలకు భంగం కలిగింది
- సినీ హీరో అక్కినేని నాగార్జున
- కొండాపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోర్టులో నివేదిక





02

## 10వేల మందితో సద్దుల బతుకమ్మ వేడుకలు

వేదిక కానున్న ట్యాంక్‌బండ్

సీఎస్ శాంతికుమారి

ఏర్పాట్లపై సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష



### జమ్ము అభివృద్ధి కోసం ప్రజలతో కలిసి ముందుకెళ్తాం

- గతంలోకంటే ఎక్కువ ఓట్లు.. సీట్లు సాధించాం
- బీజేపీపై ప్రజలకు విశ్వాసం ఉంది..
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

02

## తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ కోసం జ్యుడిషియల్ కమిషన్

మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం

ఏక సభ్య కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వానికి సిఫారసు చేయాలని నిర్ణయం



02


## వైద్యురాలి అత్యాచారం కేసులో కీలక పరిణామం

50 మంది సీనియర్ వైద్యులు, బోధనా సిబ్బంది రాజీనామా

జూనియర్ డాక్టర్ల ఆందోళనలకు సంఘీభావం

మరింత తీవ్రరూపం దాలుస్తున్న ఉద్యమం

02



### జర్నలిస్టుల నోటికాడ ముద్దను లాగేసుకుంటారా?

- జర్నలిస్టులకు మంజూరు చేసిన ఇండ్ల పట్టాలను రద్దు చేయడమేంది..?
- సీఎం రేవంత్‌కు కేంద్ర మంత్రి బండి సంజయ్ లేఖ

02

## మీ గారడీలను ప్రజలు నమ్మరు..

అందుకే హర్యానాలో కాంగ్రెస్, జమ్ములో బీజేపీ ఓటమి పాలైంది

ఈ ఫలితాలు చూసైనా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మారాలి

మాజీ మంత్రి, సిద్ది పేట ఎమ్మెల్యే హరీశ్‌రావు హాట్ కామెంట్స్



02

## హైడ్రా పేరుతో ఫిరోజ్ ఖాన్ వసూళ్లు

ప్రజాస్వరం, హైదరాబాద్:

కాంగ్రెస్ నేత ఫిరోజ్ ఖాన్ పై సోమవారం ఎంఐఎం కార్యకర్తలు దాడికి పాల్పడ్డ విషయం తెలిసిందే. ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ ఆధ్వర్యం లోనే ఈ దాడులు జరిగినా పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించారు. ఇదిలా ఉంటే తాజాగా ఈ వివాదంపై ఎమ్మెల్యే మాజిద్ స్పందించారు. ఫిరోజ్ ఖాన్ హైడ్రా పేరుతో పేద ప్రజల దగ్గరి నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అతడి మీద ఎందరో పేదలు ఫిర్యాదు చేశారని కూడా చెప్పారు. ఇందుకు సంబంధించిన ఆధారాలు తన దగ్గర ఉన్నాయన్నారు. ఫిరోజ్ ఖాన్ ఇలాగే వసూళ్లు చేస్తే కచ్చితంగా కొడతామని.. ఈ సారి చెప్పుతో కొడతామని హెచ్చరించారు.

## సుపరిపాలన రాజకీయాలు గెలిచాయి..

(మొదటి పేజీ తరువాయి)



హర్యానా ప్రజలకు నేను సెల్యూట్ చేస్తున్నాను. ఇది అభివృద్ధి, సుపరిపాలన రాజకీయాల విజయం. ఇక్కడి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ఏ రాయిని వదిలిపెట్టబోమని నేను వారికి హామీ ఇస్తున్నాను'. అని తెలిపారు. 'ఈ గొప్ప విజయం కోసం అవిశ్రాంతంగా, పూర్తి అంకితభావంతో పనిచేసిన నా కార్మిక సహోద్యోగులందరికీ నా హృదయపూర్వక అభినందనలు' అని ఎక్స్‌లో పేర్కొన్నారు. రాష్ట్ర నాయకత్వం ప్రజలకు మంచి సేవ చేయడమే కాకుండా తమ అభివృద్ధి ఎజెండాను తెలియజేశారన్నారు. ఫలితంగా హర్యానాలో బీజేపీ చరిత్రాత్మక విజయం సాధించిందని ప్రధాని తెలిపారు. జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పనితీరు గురించి ప్రధాని మోడీ ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. 'జమ్మూ కాశ్మీర్‌లో ఎన్నికలు చాలా ప్రత్యేకమైనవి.. ఆర్టికల్ 370, ఆర్టికల్ 35ఎ రద్దు తర్వాత తొలిసారిగా ఎన్నికలు జరిగాయి. ఇందులో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రజాస్వామ్యంపై ప్రజల విశ్వాసం చెక్కుచెదరకుండా ఉందని దీన్ని బట్టి స్పష్టమవుతోంది. ఇందుకు జమ్మూ కాశ్మీర్‌లోని ప్రతి ఒక్కరినీ నేను అభినందిస్తున్నాను.' అని తెలిపారు. జమ్మూ కాశ్మీర్‌లో బీజేపీ పనితీరు చూసి గర్వపడుతున్నాను. బీజేపీకి ఓటు వేసి తమపై నమ్మకం ఉంచిన వారందరికీ ధన్యవాదాలు.. జమ్మూ కాశ్మీర్ సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇస్తున్నాను. పార్టీ కార్యకర్తలు చేసిన కృషిని కూడా అభినందిస్తున్నాను. జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో మెచ్చుకోదగిన పనితీరు కనబరిచినందుకు నేషనల్ కాన్ఫరెన్స్‌ను అభినందిస్తున్నానని మోడీ అన్నారు.

## హర్యానాలో బీజేపీ.. జమ్ములో కాంగ్రెస్ కూటమి

(మొదటి పేజీ తరువాయి)



ప్రభుత్వ ఏర్పాటు చేసేందుకు మ్యాజిక్ ఫిగర్ 46 కాగా, బీజేపీకి స్పష్టమైన ఆధిక్యం లభించింది. 37 స్థానాలకు మాత్రమే పరిమితమైన కాంగ్రెస్ మరోసారి విపక్ష హోదాతో సరిపెట్టుకుంది. ఐఎన్ఎల్ డీ 2, ఇతరులు 3 స్థానాలు దక్కించుకున్నారు. అటు, ఆమ్ ఆద్మీ పార్టీ ఒక్క స్థానంలోనూ గెలవలేకపోయింది. మరోవైపు, జమ్మూ కశ్మీర్ ఎన్నికల్లో నెగ్గి ఆర్టికల్ 370 రద్దు నిర్ణయం సబబేనని నిరూపించుకోవాలని భావించిన బీజేపీకి ఆశాభంగం కలిగింది. జమ్మూ కశ్మీర్ లో నేషనల్ కాన్ఫరెన్స్‌కాంగ్రెస్ కూటమి విజయం సాధించింది. నేషనల్ కాన్ఫరెన్స్‌కాంగ్రెస్ కూటమి 48 చోట్ల నెగ్గింది. ఇందులో నేషనల్ కాన్ఫరెన్స్ 42, కాంగ్రెస్ 6 స్థానాల్లో గెలిచాయి. అయితే, బీజేపీ సొంతంగా 29 స్థానాల్లో విజయం సాధించడం గమనార్హం. పీడీపీ 3, జేపీసీ 1, సీపీఐ (ఎం) 1, ఆప్ 1, ఇతరులు 7 స్థానాలు దక్కించుకున్నారు.

## మీ గారడీలను ప్రజలు నమ్మరు..

ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :

హర్యానా, జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై మాజీ మంత్రి హరీష్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ గారడీలను హర్యానా ప్రజలు నమ్మలేదని.. అందుకే ఓటమి చవిచూడాల్సి వచ్చిందని సెటైర్లు వేశారు. అటు కశ్మీర్‌లో బీజేపీని విశ్వసించలేదని చెప్పుకొచ్చారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఈ క్రమంలో.. కాంగ్రెస్ గ్యారెంటీల గారడీని హర్యానా ప్రజలు విశ్వసించలేదని ఫలితాలు తేల్చి చెబుతున్నాయి. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో కాంగ్రెస్ చేసిన మోసాన్ని హర్యానా ప్రజలు నిశితంగా గమనించారు. ఆ ప్రభావం ఎన్నికల ఫలితాల్లో స్పష్టంగా కనబడింది. ఈ ఫలితాలు చూసిన తర్వాత అయినా రేవంత్ రెడ్డి ప్రభుత్వం, ప్రతీకార రాజకీయాలు, దృష్టి మళ్లింపు రాజకీయాలు మానుకొని, ఆరు గ్యారెంటీలను, 420 హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలి. అటు కశ్మీర్‌లో బీజేపీని విశ్వసించలేదు, హర్యానాలో కాంగ్రెస్‌ను విశ్వసించలేదు. రెండు జాతీయ పార్టీల పట్ల ప్రజల్లో విముఖత ఉన్నదనేది సుస్పష్టం అంటూ కామెంట్స్ చేశారు.

## పొలం బాట పట్టాలి

(మొదటి పేజీ తరువాయి)



విద్యుత్ సిబ్బంది అధికారుల పాత్ర చాలా ప్రాధాన్యత వుంటుందన్నారు. వ్యవసాయ పంపు సెట్లను నెలరోజుల్లోనే ఇస్తానని ఆయన తెలిపారు. అంతే కాకుండా.. విద్యుత్ సిబ్బంది అధికారులు పొలం బాట పట్టాలని, ఇక్కడ విద్యుత్ సమస్య రాకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. పొలాల్లో స్థంబాలు ఒరిగిపోకుండా చూడాలని ఆయన సూచించారు. ప్రజల ప్రాణాలు కూడా చాలా ముఖ్యమని, హ్యూమాన్ లాస్ ఎక్కడ జరుగవద్దన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుకూలంగా మనం మారాల్సి వుంటుందని, విద్యుత్ శాఖ కు కూడా స్టాఫ్ కలశాల ఏర్పాటు చేయాలన్నారు. ప్రపంచ వ్యాప్తంగా సాంకేతికంగా వస్తున్న మార్పులు ఆ కళాశాలలో నేర్పించాల్సి ఉంటుందన్నారు. పదేళ్లలో పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్‌లు ఇచ్చామని, ఖాళీలు వున్న ప్రాంతాలని ఐడెంటిపై చేశామని భట్టి విక్రమార్క తెలిపారు. సిబ్బంది నియామకం జరుగుతుందని ఆయన తెలిపారు.

**త్వరలో విద్యుత్ శాఖలో ఉద్యోగాలకు నోటిఫికేషన్...**

త్వరలో విద్యుత్ శాఖలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఖమ్మం, వరంగల్ జిల్లాల విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ 'పదేళ్లుగా నిలిచిన పదోన్నతులను ఇప్పటికే పూర్తి చేశాం. విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజలు 1912 నంబర్‌కు కాల్ చేయండి' అని సూచించారు. 'ఇటీవల వరదలకు నష్టపోయిన ప్రజలను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాం. వరదల సమయంలో శ్రమించిన విద్యుత్ సిబ్బందికి అభినందనలు. ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేస్తాం. దసరా కంటే ముందుగానే పెండింగ్ బకాయిలు విడుదల చేస్తాం.' అన్నారు.

## జమ్ము అభివృద్ధి కోసం ప్రజలతో కలిసి ముందుకెళ్తాం



ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :

జమ్ముకశ్మీర్ ఎన్నికల ఫలితాలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. జమ్మూ ప్రాంతంలో బీజేపీ విజయం చారిత్రాత్మకమని, గతంలో కంటే ఎక్కువ సీట్లు మరియు ఓట్లు పొందామన్నారు. జమ్మూ ప్రజలు మాతో ఉన్నారని మరోసారి నిరూపితమైందని, కాంగ్రెస్ ముక్త జమ్మూకాశ్మీర్ సాధనలో మేం విజయం సాధించామని కిషన్ రెడ్డి అన్నారు. కేంద్ర పార్టీ నాయకత్వ మార్గదర్శనంలో.. జమ్మూకశ్మీర్ రాష్ట్ర నాయకులు ఐకమత్యంతో అన్ని స్థాయిల్లో కష్టపడి పనిచేశారన్నారు కిషన్ రెడ్డి. జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో గతంలో ఎప్పుడు కూడా సంపాదించనన్ని ఎక్కువ సీట్లలో బీజేపీ పార్టీ ఈ ఎన్నికల్లో విజయం సాధించిందని, ఇకపై జమ్మూకాశ్మీర్ అభివృద్ధి కోసం ప్రజలతో కలిసి మరింత కష్టపడి పనిచేస్తామన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా.. ప్రధానమంత్రి మోడీ ఆత్మవిశ్వాసాన్ని తగ్గించామని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలకు ప్రజలే సరైన సమాధానం ఇచ్చారని, మోడీపై ప్రజలకున్న విశ్వాసమేంటో.. జమ్మూకాశ్మీర్, హర్యానా ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయన్నారు కిషన్ రెడ్డి. అంతేకాకుండా.. ప్రజలు చూపించిన విశ్వాసంతోనే.. జమ్మూ ప్రాంతంలోని 43 అసెంబ్లీ స్థానాల్లో.. బీజేపీ 29 స్థానాలు గెలుచుకుందన్నారు. ఈ ప్రాంతంలో కాంగ్రెస్ కేవలం ఒక్క సీటు మాత్రమే గెలిచిందని ఆయన ఉద్ఘాటించారు. కాంగ్రెస్ ముక్త జమ్మూను ప్రజలు ఈ ఎన్నికల ద్వారా మరొకసారి నిరూపించారన్నారు.



## రాజకీయ దురుద్దేశంతోనే మంత్రి సురేఖ అనుచిత వ్యాఖ్యలు

ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :

మంత్రి కొండా సురేఖ తమ కుటుంబ పరువు, మర్యాదలకు భంగం కలిగించారని సినీ హీరో అక్కినేని నాగార్జున అన్నారు. మంత్రి ఇటీవల చేసిన నటి సమంతపై చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కొండా సురేఖ కామెంట్స్‌పై క్రిమినల్ కేసుతోపాటు, పరువు నష్టం దావా విచారణలో భాగంగా మంగళవారం నాంపల్లి కోర్టుకు నాగార్జున, అమల, నాగచైతన్య తోపాటు సుప్రియ, వెంకటేశ్వర్లు హాజరయ్యారు. కోర్టు నాగార్జున స్టేట్‌మెంట్ రికార్డు చేసినట్టు సమాచారం. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ 'మా కుటుంబానికి మంచి పేరు, ప్రతిష్టలున్నాయి. కొండా సురేఖ నా కుటుంబంపై అమర్యాదకరంగా.. నాగచైతన్య, సమంతపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. మా కుటుంబ పరువు, మర్యాదలకు భంగం వాటిల్లింది. మంత్రి చేసిన కామెంట్స్ అసత్య ఆరోపణలు. రాజకీయ దురుద్దేశంతోనే ఇలాంటి కామెంట్స్ చేశారు. ఈ వార్తలు అన్ని చానెళ్లు, పేపర్లలో వచ్చాయి. కొండా సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోర్టుకు నివేదించాం.' అని నాగార్జున పేర్కొన్నారు. కాగా, ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను కోర్టు ఈ నెల 10వ తేదీకి వాయిదా వేసింది.

## 10వేల మందితో సద్దుల బతుకమ్మ వేడుకలు



ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :

హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై ఈ నెల 10న దాదాపు 10వేల మంది మహిళలతో సద్దుల బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వెల్లడించారు. సద్దుల వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లపై సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధశాఖల కార్యదర్శులు, పోలీస్ అధికారులు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. గురువారం సాయంత్రం 4 గంటల నుంచి సచివాలయం ఎదురుగా ఉన్న అమరవీరుల స్మారక కేంద్రం నుంచి వేలాది మంది మహిళలు బతుకమ్మలతో ఊరేగింపుగా ట్యాంక్‌బండ్ వద్దకు చేరుకుంటారన్నారు. వేలాది మంది కళాకారులు కళారూపాలతో ర్యాలీగా వస్తారన్నారు. ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేసిన వేదిక వద్ద జరిగే ఈ బతుకమ్మ ఉత్సవాలకు ప్రజాప్రతినిధులు హాజరవుతారన్నారు. ఈ సందర్భంగా బుద్ధ విగ్రహం, సంజీవయ్య పార్క్‌ల నుంచి ప్రత్యేకంగా ఫైర్ వర్క్స్, లేజర్ షో ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకొని పండగ శోభ వచ్చేలా నగరంలోని 150 ప్రధాన కూడళ్లలో బతుకమ్మలను ఏర్పాటు చేయడంతో పాటు పలు జంక్షన్లను విద్యుద్దీపాలతో అలంకరించినట్లు చెప్పారు. నగరంలోని అన్ని ప్రధాన కార్యాలయాలను కూడా విద్యుత్ దీపాలతో అలంకరించాలని అధికారులను ఆదేశించారు. ట్యాంక్‌బండ్‌పై బతుకమ్మ ఆడేందుకు సమీపంలోని వాడలు, కాలనీలు, బస్తీల నుండి పెద్ద ఎత్తున మహిళలు వచ్చే అవకాశం ఉన్నందున ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బండ్ వద్ద ఉన్న చిల్డ్రన్స్ పార్క్‌లోని బతుకమ్మ ఘాట్‌తో పాటు నెక్లెస్ రోడ్డులో బతుకమ్మల నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాటు చేయాలని హెచ్ఎండీఏ, జీహెచ్ ఎంసీ అధికారులను కోరారు. సాయంత్రం 5.30 నుంచి 7.30 గంటల మధ్య ట్యాంక్‌బండ్‌పై బతుకమ్మ ఉత్సవాలు జరుగుతున్నందున ట్రాఫిక్ డైవర్షన్, బారికేడింగ్, కనీస సౌకర్యాల ఏర్పాట్లను చేపట్టాలని చెప్పారు. అమరవీరుల స్మారక కేంద్రం నుంచి ట్యాంక్‌బండ్ వరకు ప్రత్యేకంగా బారికేడింగ్, లైటింగ్ సౌకర్యాలను కల్పించాలని కోరారు. ప్రతీశాఖ ఒక సీనియర్ అధికారిని ప్రత్యేకంగా నియమించి ఏర్పాట్లను పర్యవేక్షించాలని సీఎస్ ఆదేశించారు. సమీక్ష సమావేశంలో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు వాణి ప్రసాద్, దాన కిశోర్, ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా చొంగ్తు, హైదరాబాద్ సీపీ ఆనంద్, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, జీహెచ్ఎంసీ కమీషనర్ ఆమ్రపాలి కాటా, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంత, వివిధశాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ కోసం జ్యుడిషియల్ కమిషన్

ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :



ఎస్సీ వర్గీకరణ కోసం ఏర్పాటైన తెలంగాణ క్యాబినెట్ సబ్ కమిటీ తాజాగా ప్రభుత్వానికి కీలక సిఫారసు చేయాలని నిర్ణయించింది. ఎస్సీ రిజర్వ్‌డ్ కులాలను వర్గీకరించడంపై అధ్యయనం చేసేందుకు ఏక సభ్య జ్యుడిషియల్ కమిషన్ ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర క్యాబినెట్ కు సూచించనుంది. రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన నేడు క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, సీఎస్ శాంతి కుమారి, అడ్వొకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఎస్సీ వర్గీకరణ అంశంపై ఈ సబ్ కమిటీ ఇప్పటికే మూడు పర్యాయాలు సమావేశమైంది. 2011 జన గణన డేటాను ఉపయోగించుకుని ఎస్సీ వర్గీకరణ చేయాలని ఈ సబ్ కమిటీ తీర్మానించింది. ఈ క్రమంలో, సుప్రీంకోర్టు లేదా, హైకోర్టు రిటైర్డ్ జడ్జితో ఏక సభ్య జ్యుడిషియల్ కమిషన్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సూచించాలని నేటి సమావేశంలో ఈ కమిటీ నిర్ణయం తీసుకుంది. ఎస్సీ కులాల్లో అంతర్గతంగా వెనుకబడి ఉన్న కులాలు ఏవో గుర్తించేందుకు ఈ కమిషన్ తో అధ్యయనం చేయించాలని భావిస్తోంది.

## 2029లో బీజేపీ, కాంగ్రెస్ మేజిక్ ఫిగర్ దక్కదు

ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :



హర్యానా, జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. నేటి ఎన్నికల ఫలితాలతో కొన్ని అంశాల్లో స్పష్టత వచ్చిందని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. మహారాష్ట్ర, ఝార్ఖండ్, ఢిల్లీ ఎన్నికల ఫలితాల తర్వాత మరింత స్పష్టత వస్తుందన్నారు. 2029 ఎన్నికల్లో జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ మేజిక్ ఫిగర్‌కు దూరంగా ఆగిపోతాయన్నారు. తదుపరి కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో ప్రాంతీయ పార్టీలే కీలకమవుతాయన్నారు. దశాబ్దం, అంతకంటే ఎక్కువ కాలమే ఈ పరిస్థితి కొనసాగవచ్చని అభిప్రాయపడ్డారు. ఐదు హామీల పేరుతో కర్ణాటకలో, ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణలో, 10 హామీలతో హిమాచల్ ప్రదేశ్‌లో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి హర్యానా ప్రజలు మాత్రం బుద్ధి చెప్పారని, వారి అబద్ధపు హామీలను నమ్మలేదన్నారు. ప్రపంచం ఇప్పుడు అన్ని విధాలుగా అనుసంధానమైందని, ఇలాంటి పరిస్థితుల్లో హామీలను అమలు చేయకుంటే నష్టం తప్పదని కాంగ్రెస్ పార్టీకి అర్థమై ఉంటుందన్నారు.

## జర్నలిస్టుల నోటికాడ ముద్దను లాగేసుకుంటారా?

ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :



జర్నలిస్టుల నోటికాడ ముద్దను లాగేసుకుంటారా? అంటూ సీఎం రేవంత్ రెడ్డికు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బహిరంగ లేఖ రాశారు. కరీంనగర్ జర్నలిస్టులకు మంజూరు చేసిన ఇండ్ల పట్టాలను రద్దు చేయడంపై ఆయన మండిపడ్డారు. జర్నలిస్టులు పడుతున్న కష్టాలపై లేఖలో పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ ముందర కరీంనగర్ జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగింది. గత ప్రభుత్వం ఇచ్చిన పట్టాలను మీ ప్రభుత్వం రద్దు చేయడం బాధాకరమైన విషయం. అన్ని పథకాల్లో మహిళలలే మీరు ప్రాధాన్యత ఇస్తానని.. 'మహాలక్ష్మి' పథకం అందిస్తానని ఇంటి యజమానురాలుగా మహిళనే ఉంటుందని కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చింది. సీఎం సోడాలో మీరు, మీ మంత్రివర్గ సహచరులు సైతం ఇదే విషయాన్ని పదేపదే చెప్పారు. కానీ అందుకు భిన్నంగా తెలంగాణలో అతి పెద్ద పండుగైన విజయదశమి ముందర మహా ఇష్టమైన బతుకమ్మ పండుగ ముంగిట జర్నలిస్టు కుటుంబ సభ్యులైన మహిళల పేరిట ఇచ్చిన ఇండ్ర స్థలాలను రద్దు వారిని తీవ్ర మానసిక క్షోభకు గురిచేయడం ఎంతవరకు సమంజసం? కరీంనగర్‌లోని 118 జర్నలిస్టులకు వారి భార్యల పేరిటి సగటు 2023 అక్టోబర్ 7వ తేదీన ప్రొసీడింగ్ నెంబర్. LOOKNR/2BHK/9/2021/8 మితకుంట వద్ద పట్టాలతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు అర్హులను ఎంపిక చేసామని పేర్కొంటూ ఉత్తర్వులు ఇచ్చారు. జర్నలిస్టులందరికి వారి సతీమణిల పేరిట ఈ పట్టాలను గత బతుకమ్మ పండుగ ముందర అందించారు. తర్వాత మీ ప్రభుత్వం రాగానే.. అందులో కొందరు అనర్హులు ఉన్నారంటూ మీ ప్రభుత్వంలోని కొందరి ఆదేశాలు మేరకు వివాదం చేపట్టారు. చేతికి అందిన పట్టాలు చూస్తూ ఇన్నాళ్లు మురిసిన కటాయించిన స్థలాల్లోకి వెళ్లే అవకాశం ఇస్తారని ఆశతో ఎదురు చూశారు. వివాదం తర్వాత.. అవర్హులను తీని అర్హులైన వారికి ఇస్తారని ఎదురు చూశారు. కానీ" అన్యాయంగా. దాపు కణుదు చల్లగా చెయెప్పినట్టు గతంలో ఇప్పుడని రద్దు అయ్యాయని ఇప్పుడు అధికారులు చెప్పుకునం నోటి కా అడపడుచు. కన్నీళ్లు పెట్టే పరిస్థితి ముందిం చారు. వారంతా తీవ్ర ఆవేదనలో ఉన్నారు. ప్రస్తుత సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఏందనేది మీకు తెలుసు. వారి ఆర్థిక పరిస్థితి అంతం మాత్రమేనని, అత్యధిక మంది జర్నలిస్టులు నేటికీ కిరాయి ఇండ్లలోనే జీవనం సాగిస్తున్న విషయం విదితమే అన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని గతంలోనూ పలుమార్లు మిమ్ముల్ని కోరారు. ఇప్పటికైనా మీరు వెంటనే స్పందించి కరీంనగర్లో జర్నలిస్టులకు న్యాయం చేయాలని కోరుతున్నా అని లేఖలో పేర్కొన్నారు. గతంలో ఇచ్చిన ఇండ్ల పట్టాల్లో ఎవరైనా కొంతమంది అనర్హులు ఉంటే వాళ్లను తీసేసి ఏళ్ల తరబడి ఇదే వృత్తితో చాలీచాలని వేతనాలతో బ్రతుకు సాగిస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ అండగా నిలబడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అందులో భాగంగా రద్దు చేసిన ఇండ్ల పట్టాలను వెంటనే పునరుద్దరించడంతోపాటు ఆ స్థలాల్లో డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించి ఇవ్వాలని కోరుతున్నా, జిల్లాలో అర్హులుగా ఉండి ఇండ్ల స్థలాలకు నోచుకోని మిగిలిన జర్నలిస్టులకు కూడా ఇంటి పట్టాలు ఇవ్వాలి. ఈ విషయంలో మీరు సానుకూల నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నా అని లేఖలో పేర్కొన్నారు.

## వైద్యురాలి అత్యాచారం కేసులో కీలక పరిణామం

ప్రజాస్వరం, నేషనల్ బ్యూరో:

కోల్ కతా వైద్యురాలి అత్యాచార ఘటనకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమం తీవ్ర రూపం దాలుస్తోంది. తాజాగా మరో కీలక పరిణామం చోటు చేసుకున్నది. ఆర్ జీకార్ ఆస్పత్రికి సంబంధించి 50 మంది సీనియర్ వైద్యులు, బోధనా సిబ్బంది రిజైన్ చేశారు. వీరంతా జూనియర్ డాక్టర్లు చేస్తున్న ఆందోళనలకు సంఘీభావం ప్రకటించారు. ఆగస్టు 9న ఆర్‌జీ కర్ ఆస్పత్రిలో జూనియర్ వైద్యురాలు హత్యాచారానికి గురైన విషయం తెలిసిందే. ఈ ఘటన దేశాన్ని కుదిపేసింది. పెద్ద ఎత్తున ఆందోళనలు జరిగాయి. ఇక ఆమెకు మద్దతుగా జూనియర్ వైద్యులు విధులు బహిష్కరించి ఆందోళనలు చేపడుతున్నారు. బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం 15 మంది సీనియర్ వైద్యులు జూడాల నిరాహార దీక్షకు సంఘీభావం ప్రకటించగా.. ఆర్‌జీ కర్ ఆస్పత్రిలోని 50 మంది సీనియర్ వైద్యులు, బోధనా సిబ్బంది మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు.

ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

# మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట





## లలిత త్రిపుర సుందరి అవతారంలో అమ్మవారు

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 8 (ప్రజా స్వరం) :**

మాలధారణతో మనుషుల్లో సత్ప్రవర్తన తోపాటు భక్తి భావం పెరిగి మార్పు వస్తుందని, ఆలయ పూజారి శివప్రసాద్ మంగళవారం తెలిపారు. చిన్న శంకరంపేట మండలంలోని కొరివి పల్లి గ్రామంలో దుర్గా మాత దేవాలయంలో దుర్గామాత భక్తులు 15 ఎళ్లుగా నవరాత్రి ఉత్సవాల నిర్వహిస్తూ, ప్రత్యేక పూజలు చేస్తున్నారు. మంగళవారం దుర్గామాత ఆలయలో దుర్గా మాత భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొరివిపల్లి లో 15 సంవత్సరాలుగా దుర్గామాతకు భక్తులు నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం గ్రామానికి శుభ సూచకమన్నారు.దుర్గామాత అమ్మవారు మొక్కుకున్న భక్తుల కోర్కెలు తీర్చే దైవమని తెలిపారు.

## చిన్నశంకరంపేటలో అట్ల బతుకమ్మ



**చిన్నశంకరంపేట, అక్టోబర్ 8 (ప్రజాస్వరం) :**

బతుకమ్మ సంబరాలలో ఎనిమిది రోజుల నుండి బతుకమ్మలు పేరుస్తూ మహిళలు చిన్న పెద్ద, పేద ధనిక తేడా లేకుండా బతుకమ్మ ఆడుతూ పాడుతూ ఆటలాడారు. చిన్న శంకరం పేట మండలం సూరారం అంబాజీపేట, గవలపల్లి, మడూర్, చందంపేట, రుద్రారం, జంగరాయి, చందాపూర్, ధర్పల్లి, గ్రామాలలో అట్ల బతుకమ్మతో మహిళలు బతుకమ్మ ఆటలాడారు. బతుకమ్మ ఆలిగిపోవడంతో గురువారం సద్దుల బతుకమ్మ పండగ మండలంలోని గ్రామాలలో నిర్వహిస్తారు బతుకమ్మతో నిమజ్జనంతో బతుకమ్మ పండుగ వస్తుంది

## జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**మెదక్, అక్టోబర్ 08 (ప్రజా స్వరం) :**


మెదక్ జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ నూతన కమిటీ అభినందన సభ మంగళవారం మెదక్ చర్చ్ సి ఎస్ ఐ చర్చ్ ఆవరణ లోని సండే స్కూల్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని రెవ. బిషప్ గుండా దాస్ ఎల్లం వారి సంస్థ ఆధ్వర్యంలో మెదక్ మహా దేవాలయం నిర్మించి 100 వసంతాల వేడుకలకు సిద్ధ పడుతున్న శుభవేళ దేవాలయ నిర్మాత సిడబ్యూ పాస్నెట్ దొర సేవలను జ్ఞాపకం చేసి కొని వారి గౌరవార్థం సేవకులను "సేవక రత్న" పేరుతో నూతన కమిటీ ని, అడ్వైసర్ కమిటీని, జిల్లా లోని 21 మండలాల ఆధ్యక్షులను, సిఎస్ఐ సంఘ సేవకులను, ఘనంగా సన్మానించారు. సేవకులకు పాస్నెట్ దొర పేరు నా మెమంటోస్ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ కాతేడ్రెల్ సంఘ కాపరి రెవ.డా. టీ. శాంతయ్య, రెవ. గుండా. దాస్ ఎల్లం, ప్రెసిడెంట్ వినయ్ కుమార్, జనరల్ సెక్రటరీ నెల్సన్, వైస్ ప్రెసిడెంట్ జీవ రత్నం, ట్రెసరేర్. ఏసుబాబు, జాయింట్ సెక్రటరీ హేంద్రి పాల్, గంట సంపత్, ప్రభాకర్, సుమారుగా 200 ల మంది పాస్టర్లు పాల్గొన్నారు.

# ఏడుపాయల్లో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

శ్రీదుర్గాదేవిగా వన దుర్గామాత దర్శనం

అమ్మవారికి బోనాలు సమర్పించిన భక్తులు

దర్శించుకున్న ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి దంపతులు



**మెదక్, అక్టోబర్ 08 (ప్రజా స్వరం) :**

మెదక్ జిల్లాలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల శ్రీ వన దుర్గాభవాని మాత దేవస్థానం లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీ వన దుర్గాభవాని మాత శ్రీ దుర్గాదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఆలయ అర్చకులు దుర్గామాతను ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక గోకుల్ షెడ్ లో ఏర్పాటు చేసిన దుర్గా మాత ఉత్సవ మండపం నుంచి భక్తులు బోనాలు తీసుకుని రాజగోపురం వద్దకు డప్పు చప్పుళ్ల మధ్య తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు. కాగా దుర్గామాతను ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి దంపతులు దర్శించుకుని బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో ఆలయ ఈవో చంద్రశేఖర్, పాపన్నపేట మాజీ ఎంపీపీ పుల్లన్నగారి చందన ప్రశాంత్ రెడ్డి, పాలక మండలి మాజీ చైర్మన్ బాలాగౌడ్, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మండల పరిధిలోని వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# యువత దేశ సేవకు అంకితం కావాలి





**దౌల్తాబాద్, అక్టోబర్ 8 (ప్రజాస్వరం) :**

భారతదేశ భవిష్యత్తు నేడు యువతరం భుజస్కందాలపై ఉందని దేశ సేవ కోసం యువత అంకితం కావాలని రాష్ట్రీయ స్వయంసేక్ సంఘ్ ఉమ్మడి మెదక్ జిల్లా విభాగ్ కార్యనిర్వాక్ బోల నాగభూషణం పేర్కొన్నారు.ఆర్ఎస్ఎస్ స్థాపించి శత సంవత్సరం పూర్తయిన సందర్భంగా మంగళవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో స్వయం సేవకుల ఆధ్వర్యంలో పాద సంచలన్(ర్యాలీ) నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన వీధుల్లో రూట్ మార్చ్ నిర్వహించి బాలుర పాఠశాలలో విజయదశమి ఉత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉమ్మడి మెదక్ జిల్లా విభాగ్ కార్యనిర్వాక్ బోల నాగభూషణం మాట్లాడుతూ మహారాష్ట్రలో 1924లో సాధితమైన రాష్ట్రీయ స్వయంసేవ సంఘ్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతుందని కోట్లాదిమంది ఆర్ఎస్ఎస్ సైనికులు దేశ రక్షణలో భాగస్వాములు అవుతున్నారని తెలిపారు. మనదేశంలో కులమతాలు లేవని వృత్తులను బట్టి మాత్రమే కులాలు ఏర్పడినయాని హిందువులందరూ గడప లోపలనే కులం గడప దాటితే హిందువులం అన్న మాదిరిగా ఐక్యమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, పాల్గొన్నారు.







# మానవ జీవితంలో ప్రశాంతత కరువు

## ఉపాధ్యాయ రత్న జల్లిపల్లి బ్రహ్మం

**దౌల్తాబాద్, అక్టోబర్ 8(ప్రజా స్వరం) :**

ఆధునిక ఉరుకుల పరుగుల జీవితంలో మానవునికి జీవితంలో ప్రశాంతత లేకుండా పోతుందని తన గురించి తాను ఆలోచించే సమయమే లేని తీరికలేకుండా గడుపుతున్నారని ఉపాధ్యాయ రత్న డాక్టర్ జల్లిపల్లి బ్రహ్మం అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో శ్రీ దుర్గా భవాని ఆలయం వద్ద దుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉపవాస దేవి వైభవం పై ప్రవచనాలు బోధించారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మానవునికి ఆధ్యాత్మిక సేవలో ప్రశాంతత లభిస్తుందని ప్రతి వ్యక్తిలో ఆధ్యాత్మికత భావన పెంపొందించుకోవాలన్నారు. నేడు కంప్యూటర్ ఆధునిక యుగంలో యాంత్రికరణ నేపంతో మానవుడు విశ్రాంతి లేకుండా యంత్రాల లాగా పరుగులు పెడుతున్నాడు. మానవుని ఆరోగ్య జాగ్రత్తలు కూడా పాటించలేని స్థితిలో పయాణిస్తున్నాడు. ఉదయం నిద్ర లేచింది మొదలు రాత్రి నిద్రించే వరకు అలసట లేకుండా జీవితంతో పోరాడుతున్నాడు. రాబోయే రోజులలో రోబోలు యంత్రాలతో పనిచేసుకునే పరిస్థితి వస్తుందన్నారు. ఇప్పటికే మనిషి శారీరక దృఢత్వం కోసం వ్యాయామం చేయడం గానీ కష్టపడి పని చేయడం గాని తగ్గిందన్నారు. ప్రతి మనిషికి దైవభక్తి తో పాటు మనుషుల పట్ల ప్రేమ దయా కరుణ కలిగి ఉండాలన్నారు. ఆలయాలలోనే ప్రశాంతత లభిస్తుందన్నారు. మానవునికి శారీరక శ్రమ లేకపోవడంతో అనేక వ్యాధుల బారిన పడుతున్నాడు. సమయానుకూలంగా ఆహారం తీసుకుంటూ మానసిక ఒత్తిడి తగ్గించుకొని సరైన నిద్ర ఉంటే ఆరోగ్యంగా ఉంటారు శాస్త్రవేత్తలు అంతు పట్టని మాయని ఈ అమ్మవారి శక్తి అన్నారు ఫిలాసఫర్లు పరిశోధనలు జరుపుతూ జరుపుతూ చివరికి ఫలితం రాకపోవడంతో ఏదో బలమైన శక్తి ఉందని అన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు ఒక మహిళ ఒకరికి భార్య మరొకరికి అత్త కోడలు బిడ్డ మనమరాలు మేనత్త ఏ విధంగా అవుతుందో అదే మాదిరిగా ఈ అమ్మ ముగ్గురమ్మల మూలపుటమన్నారు 20 సంవత్సరాల క్రితం ఈ దౌల్తాబాద్ పట్టణంలో అమ్మవారి శరణ నవరాత్రులను నిర్వహించడానికి దూల్ పేట కు నా విద్యార్థులతో కలిసి సీతాఫలాల డీసీఎం లో వెళ్లి అమ్మవారిని కొనుగోలు చేయడం జరిగిందన్నారు ఆ రోజుల్లో సముద్రాల పెద్ద శ్రీశైలం గుప్తా ద్వారా అమ్మవారిని కొనుగోలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు 20 సంవత్సరాల తిరిగేసరికి అమ్మవారు దుర్గమ్మ రూపంలో ఈ పాపము గడ్డ ప్రాంతంలో కొలువు చేరడం సంతోషకరమన్నారు ఈ దేవాలయం గతంలో చిన్న మండపముగా ఉండేది అన్నారు అప్పుడు ఈ పోలీస్ స్టేషన్లో ఆందోల్ శ్రీనివాస్ అనే కానిస్టేబుల్ ప్రతి రోజు చిన్నపాటి విగ్రహాలకు పూజ చేస్తూ ఉద్యోగాన్ని కొనసాగించారు అప్పట్లో ఎస్సై రాత పరీక్ష రాసి ప్రస్తుతం ఆయన సీఐగా సేవలు అందిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు అదే మాదిరిగా ఈ ఆలయాన్ని నిర్మాణం చేసిన ప్రతి ఒక్కరు బాల్యంలో ప్రాథమిక పాఠశాల అమ్మవారి సేవలో పాల్గొన్న విషయాన్న ఆయన గుర్తు చేశారు మనం ఎంత ఎదిగినా ఒదిగి ఉండడమే జీవన విధానం అని ఆయన అన్నారు సనాతన ధర్మాన్ని ఎవరైతే రక్షిస్తారో వారి భరోసా పూర్తిగా ఈ అమ్మవారు చూసుకోవడానికి నిదర్శనమే ఈ దేవాలయం అన్నారు దౌల్తాబాద్ లో ఎలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించిన నాకు సమాచారం ఇస్తే చాలు అన్నారుఈ కార్యక్రమంలో దుర్గాభవాని ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కలెక్టరేట్‌లో బతుకమ్మ ఉత్సవాలు



**మెదక్, అక్టోబర్ 08 (ప్రజా స్వరం):**

బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మెదక్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బతుకమ్మ ఉత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా బతుకమ్మ జరుపుకుంటామని వారి సౌకర్యార్థం అవసరమగు ఏర్పాట్లు చేయాలన్నారు. బతుకమ్మ జరుపుకునే అన్ని ప్రాంతాల వద్ద లైటింగ్, మంచినీటి సౌకర్యం, సౌండ్ సిస్టం బతకమ్మ జరిగే, అన్ని ప్రాంతాల్లో తదితర మౌలిక సదుపాయాలతో పాటు చెరువులలో గుర్రెపు డెక్క తొలగించాలని, ప్రతి మండలంలో బతుకమ్మ సంబరాలను విజయవంతంగా నిర్వహించడానికి తగిన చర్యలు తీసుకోవాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. డీఆర్డీవో మెప్మా ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణ ఆవరణలో సాంప్రదాయ వంటకాల ప్రదర్శన, స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు బతుకమ్మ ఆడిన తరువాత చెరువుల్లో నిమజ్జనం చేస్తారని నిమజ్జన ఘాట్లు వద్ద విద్యుత్ ఏర్పాట్లు, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. మహిళలు నీళ్లలోకి దిగకుండా భద్రతపై పటిష్ఠ చర్యలు తీసుకోవాలని అన్నారు ట్రాఫిక్ నియంత్రణ, మహిళ పురుషుల పోలీసులతో పటిష్ట పోలీసు బందోబస్తు, సిసి కెమెరాల ఏర్పాటు, నిరంతరాయ విద్యుత్ సరఫరా, నగరం , వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వైద్య అంబులెన్స్లు , తెలంగాణ సంప్రదాయం, సాంస్కృతి ప్రతిబింబించే విధంగా సాంస్కృతిక కార్యక్రమలు ఏర్పాటు చేయాలన్నారు. వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుటకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు భారీ వాహనాలు ప్రధాన రహదారి పై రాకుండా మళ్లించడం పోలీస్ యంత్రాంగం తరపున పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మెదక్ ఆర్డీవో రమాదేవి, జెడ్పీ సీఈవో ఎల్లయ్య, డీఆర్డీవో శ్రీనివాసరావు, మెప్మా పీడీ ఇందిరా పాల్గొన్నారు.



## ముదిరాజులకు మార్కెట్ చెర్మన్ పదవి కేటాయించాలి

కిసరి నర్సింహులు ముదిరాజ్

**శామీర్‌పేట, ప్రజాస్వరం :**
మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ముదిరాజు వర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలి అని సీనియర్ కాంగ్రెస్ నాయకులు కీసరి నర్సింహులు ముదిరాజ్ అన్నారు. మంగళ వారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి వీర విధేయుడిగా పనిచేస్తున్నానని, పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీ ని యమాలకు కట్టుబడి పనిచేస్తున్నానని, జెండాలు మోసి, పార్టీ నియమాలకు కట్టు బడి ఉండి, పార్టీనే నమ్ముకున్న నాకు మేడ్చల్ మార్కెట్ కమిటీలో తగు ప్రాధా న్యత ఇవ్వాలన్నారు.



హర్యానా రాష్ట్రంలో బీజేపీ హ్యాట్రిక్ విజయం సాధించి, జమ్ముకాశ్మీర్ రాష్ట్రంలో మెరుగైన ఫలితాలు సాధించడంతో గుండ్లపోచంపల్లి మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు ఉషిగారి శ్రీని వాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబురాలు జరుపుకున్నారు.
కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షులు విక్ర మ్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహ న్‌రెడ్డి, కౌన్సిలర్లు దొడ్ల మల్లికార్జున్, అమరం సరస్వతీ, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, అశోక్, శ్రీధర్, నరేష్, నవీన్ పాల్గొన్నారు.
**- మేడ్చల్, అక్టోబర్ 8 (ప్రజా స్వరం)**

## మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచాలి

**కీసర, అక్టోబర్ 8 (ప్రజా స్వరం) :**
నాగారం మున్సిపాలిటీ ఎప్పుడు పరిశుభ్రంగా ఉండే విధంగా కృషి చేయాలి అని మున్సిపాలిటీ ఇంచార్జ్ కమిషనర్ ఏ.నాగమణి అన్నారు. మంగళవారం నాగారం మున్సిపాలిటీ కార్యాలయం లో డోర్ టు డోర్ చెత్త సేకరించే వారితో (ఆటోల వారితో), మున్సిపల్ జవాన్లతో ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ ఏ. నాగమణి సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటింటి చెత్త సేకరణలో నిర్లక్ష్యం చేయొద్దన్నారు. మున్సిపల్ జవాన్లకి వార్డులలో ఎక్కడ కూడా చెత్త లేకుండా శుభ్రం ఉండేటట్టు చూడాలని మరి ఎక్కడ కూడా చెత్త ఉండకుండా చూడాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ కే. చంద్రశేఖర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ

### జిల్లా అదనపు కలెక్టరు రాధికాగుప్తా

**శామీర్‌పేట్, ప్రజా స్వరం :**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో డీఆర్డీఏ, సీపీవో, డీపీవో శాఖల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టరు రాధికాగుప్తా, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ బతుకమ్మలను చాలా బాగా చేశారని, పండుగలను అందరు కలిసి ఆనందోత్సహాలతో జరుపుకోవాలని అన్నారు. కలెక్టరేట్లోని మహిళ అధికారులు, సిబ్బందితో కలిసి జెసి, డీఆర్‌వో ఆనందోత్సహాలతో బతుకమ్మ ఆటలు ఆడారు. బతుకమ్మలను అందంగా పేర్చి తెచ్చిన డీఆర్‌డీఏ, సీపీవో, డీపీవో శాఖల వారికి పెద్దబాలశిక్ష పుస్తకాలను జేసీ బహుకరించారు. మహిళలందరు బతుకమ్మ పాటలు పాడుతూ ఎంతో సంతోషంగా బతుకమ్మ ఆడారు.











## మేడ్చల్లో ఘనంగా సద్దుల బతుకమ్మ

**మేడ్చల్, అక్టోబర్ 08 (ప్రజా స్వరం) :**
సద్దుల బతుకమ్మ పండుగ సంబురాలు మేడ్చల్ పట్టణంలో మహిళలు ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం మేడ్చల్ పట్టణంలోని వీధుల్లో మహిళలు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. తీరొక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి కాలనీలలో మహిళలు సామూహికంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతకమ్మ పండుగ అని, ప్రతి ఏటా బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు.ఎంగిలిపూల బతుకమ్మ తర్వాతి 7వ రోజు మేడ్చల్ పట్టణంలో సద్దుల బతుకమ్మ పండుగ జరుపుకుంటామని తెలిపారు. సంబరాల్లో చిన్నారులు,మహిళలు పాల్గొని సాంస్కృతి సంప్రదాయంగా బతుకమ్మ ఆడారు..

## నేటి నుంచి 13 వరకు అమ్మవారి ఉత్సవాలు




**మేడ్చల్, అక్టోబర్ 8 (ప్రజా స్వరం) :**
మేడ్చల్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్భోజనిన్ దుర్గోత్సవ్ 2024 ఆధ్వర్యంలో దేవీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించ నున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పట్టణంలోని సుమంగళి ఫంక్షన్ హాల్ వేదికగా మేడ్చల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో దుర్గా భవాని అమ్మవారి ఉత్సవాలుంటాయన్నారు. నేటి నుంచి 13 వ తేదీ ఆదివారం వరకు ఉత్సవాలుంటాయన్నారు. మొదటి రోజు బుధవారం ఉదయం షష్టి పూజ, సాయంత్రం భక్తులు కాలనీవాసులతో సాంస్కృతిక కార్యక్రమాలు, 2వ రోజు గురువారం ఉదయం సప్తమి పూజ, పుష్పాంజలి పూజ, సాయంకాలం దాండియా నిర్వహిస్తామన్నారు. 3వ రోజు శుక్రవారం సాయంత్రం అష్టమి పూజ, సంధ్యా పూజ, అమ్మవారి పాటలతో మ్యూజికల్ నైట్ కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం, 4వ రోజు శనివారం సాయంత్రం నవమి పూజ, దశమి పూజ అనంతరం అమ్మవారి పాటలతో మ్యూజికల్ నైట్ కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. 5వ రోజు ఆదివారం ఉదయం సింధూర్ ఉత్సవం, ముగింపు కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వహకులు తెలిపారు. పట్టణ ప్రజలు అమ్మవారి పూజా కార్యక్రామల్లో పాల్గొనాలని కోరారు.

## నాగారంలో అన్నదానం

### హాజరైన తోటకూర వజ్రెష్

**కీసర, అక్టోబర్ 8 (ప్రజా స్వరం) :**
నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి శ్రీమహంకాళి దేవాలయం 32వ దేవీ శరన్నవరాత్రుల పూజలో గ్రామ పురోహితులు ప్రధాన అర్చకులచే ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ మహంకాళి దేవీ శ్రీ దసరా శరన్నవరాత్రుల ప్రత్యేక అభిషేక పూజలు పూజలు ఘనంగా జరుగుతున్నాయి .6వ రోజు మహాలక్ష్మి దేవి అలంకరణలో మహంకాళి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం నిత్య అన్నదాన కార్యక్రమంలో అన్నదాత రాంపల్లి మాజీ ఉప సర్పంచ్ పరిగే మహిపాల్ రెడ్డి నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ హాజరై శ్రీ మహంకాళి దుర్గామాత అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు తోటకూర వజ్రెష్ యాదవ్ ను ఆశీర్వదించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు.అనంతరం పరిగే మహిపాల్ రెడ్డి ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అద్యక్షులు వేముల మహేష్ గౌడ్ , సీనియర్ నాయకులు దర్గా దయాకర్ రెడ్డి , వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్ , కౌన్సిలర్లు చింతల సరితా రమేష్, మాదిరెడ్డి వెంకట్ రెడ్డి , అన్నం రాజు సుమిత్ర సురేష్ , మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాసరెడ్డి , ఉపాధ్యక్షులు పొట్ట విగ్నేష్ ,ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి, యూత్ అధ్యక్షుడు గండి ఓం ప్రకాష్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలసాని భూమయ్య యాదవ్ , బాల్ రాజ్ యాదవ్ ,నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.








పీర్జాదిగూడ పరిధిలో నూతనంగా ప్రారంభమైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఆధ్వర్యంలో మంగళవారం బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ డైరెక్టర్ నష్మీ ద్,మేనేజర్ నరేష్ పాల్గొని వినియోగదారులతో కలిసి సంప్రదాయ బద్ధంగా జరుపుకున్నారు.
**- మేడిపల్లి, అక్టోబర్ 08 (ప్రజాస్వరం)**




పూల వాగుగా మారిన
**మూలవాగు**

## వేములవాడలో ఘనంగా
# సద్దుల బతుకమ్మ వేడుకలు



బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్










**ప్రజాస్వరం ప్రతినిధి, వేములవాడ :** తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగ ఉన్న ప్రత్యేకత మరే పండుగకు లేదు తెలంగాణ సంస్కృతిని ఒట్టి పడేలా చేసేది బతుకమ్మ పండుగ.ఈ పండుగను దాదాపు తొమ్మిది రోజులు చేసుకుంటారు తెలంగాణ రాష్ట్ర ప్రజలు.ఈ పండుగ పూర్తిగా పూలతో చేసేది. అయితే అందరూ సద్దుల బతుకమ్మ ను తొమ్మిది రోజుల్లో చేసుకుంటారు. కానీ వేములవాడ రాజన్న సన్నిధిలో మాత్రం ఏడు రోజులకే సద్దుల బతుకమ్మ ని ర్వహిస్తున్నారు. సద్దుల బతుకమ్మ పండుగను తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ తొమ్మిది రోజుల్లో చేసుకుంటే.. వేములవాడ ప్రజలు మాత్రం ఏడు రోజుల్లో చేసుకోవడం గమనార్హం.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు ప్రతీక బతుకమ్మ. ఆడబిడ్డలంతా సంబురంగా జరుపుకొనే ఘనమైన వేడుక ఇది. ప్రకృతిని ఆరాధిస్తూ సాగే పూల పండుగ బతుకమ్మ.ఒక్క మాటలో చెప్పాలంటే ప్రపంచంలో మరెక్కడా కనిపించని, తెలంగాణకు మాత్రమే సొంతమైన విసూత్నమైన, అరుదైన పూల వేడుక బతుకమ్మ. పూలతో దేవుడిని కొలవడం కాదు.. పూలనే దేవుడిలా కొలిచే వేడుక ఇది. బతుకమ్మ అంటే బతుకుదెరువును మెరుగుపరిచే అమ్మ అని అర్థం. తొమ్మిది రోజులు తెలంగాణ అంతటా ఒక జాతరలా సాగి చివరిరోజు సద్దుల బతుకమ్మగా మన వాకిళ్లో బతుకుదెరువును ఆవిష్కరిస్తుంది. ఆటపాటలతో మనల్ని సేదతీరుస్తుంది. జీవన సంబురాన్ని ఆవిష్కరిస్తుంది. ప్రపంచంలో మరెక్కడా లేనివిధంగా తెలంగాణలో మాత్రమే జరుపుకొనే పండుగ బతుకమ్మ. స్వరాష్టంలో రాష్ట్ర పండుగగా గుర్తింపు పొంది నేడు ప్రపంచంలో తెలంగాణవారున్న చోటల్లా పూలజాతరై వర్ధిల్లుతోంది. ఆడబిడ్డలంతా ఒక్కచోట చేరి వాడవాడలా నిర్వహించే ఉత్సవమే బతుకమ్మ. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం ఈ బతుకమ్మ పండుగ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్క ఆడబిడ్డ జరుపుకునే ఘనమైన వేడుక బతుకమ్మ ప్రకృతిని పువ్వులతోని అందమైన బతుకమ్మను పేర్చి తెలంగాణ ఆడపడుచులంతా ఘనంగా ఆనందోత్సవాలతో వారి పుట్టింటిట్లో జరుపుకునే వేడుక బంధాలను అనుబంధాలను గుర్తుచేసుకొని ఆడుకునే ఆట బతుకమ్మ పండుగ ఆరాధిస్తూ తెలంగాణ సంస్కృతిని వారసత్వాన్ని ప్రపంచానికే చాటి తొమ్మిది రోజులపాటు ఆటపాటలతో ఆడుకునే మన బతుకమ్మ పండుగ చివరి రోజున గౌరీదేవిని అత్యంత పూజించి భక్తి శ్రద్ధలతో పూజించి బతుకమ్మ పండుగను జరుపుకున్నారు.



రంగు రంగుల పూలతో బతుకమ్మ పేర్చిన మహిళ

## సద్దుల బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మంగళవారం వేములవాడలోని బతుకమ్మ తెప్ప వద్ద నిర్వహించిన సద్దుల బతుకమ్మ సంబురాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. భారీ ఎత్తున నిర్వహించిన బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్నారు. భారీ ఎత్తున వేలాదిగా మహిళలు తరలిరావడంతో సమూహాలుగా ఏర్పడి బతుకమ్మ, కోలాటాలు ఆడారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ప్రతి ఒక్క సమూహం వద్దకు వెళ్లి అభివాదం చేశారు. బండి సంజయ్ ను కలిసేందుకు, ఆయనతో సెల్ఫీలు దిగేందుకు జనం పోటీలు పడ్డారు. అందరితో సెల్ఫీలు దిగుతూ ముందుకు సాగారు. అంతకముందు బండి సంజయ్ ఎములాడ రాజన్న ఆలయానికి విచ్చేశారు. ఆలయ అధికారులు సంజయ్ కు ఘన స్వాగతం పలికారు. రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి సంజయ్ కు ఆలయ పూజారులు ఆశీర్వచనం అందించారు. అనంతరం కరీంనగర్ లోని మహాశక్తి ఆలయంలో నిర్వహించే దాండియా వేడుకలకు హాజరయ్యేందుకు బయలుదేర వెళ్లారు.



బతుకమ్మ ఆడుతున్న మహిళలు





డోలు వాయిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నేతలు



బతుకమ్మ వేడుకలు విచ్చేసిన కేంద్ర మంత్రికి స్వాగత్వం పలుకుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్




బతుకమ్మ పాటలు పాడుతున్న విమలక్క



బతుకమ్మ ఎత్తుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

# చరిత్రను తిరగరాసిన 'తుంబాడ్'

## రీ రిలీజ్‌లో రూ.35 కోట్ల కలెక్షన్స్




కొన్ని సినిమాలను మాటల్లో వర్ణించడానికి పదాలు చాలవు. డిక్షనరి కొనుక్కొని కొత్త కొత్త పదాలను వెతుక్కోవాల్సి ఉంటుంది. అలా మాటల్లో చెప్పలేని సినిమాల్లో 'తుంబాడ్' ఒకటి. మైథలాజికల్ హారర్ బ్యానర్‌లో వచ్చిన ఈ మూవీకి రాహి అనిల్ బార్వే, ఆనంద్ గాంధీ సంయుక్తంగా దర్శకత్వం వహించారు. ఇక 2018లో చిన్న సినిమాగా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద హిట్టు కొట్టడమే కాకుండా రూ.13 కోట్ల వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా ప్రమోషన్స్ సరిగ్గా లేకపోవడం, కరోనా రావడంతో ప్రేక్షకుల ఆసక్తి చూపలేదు. అయితే లాక్‌డౌన్ టైంలో ఓటీటీలోకి వచ్చిన తర్వాత ఈ సినిమా దశ పూర్తిగా మారిపోయింది. ఈ చిత్రం చూసిన ప్రేక్షకులు ఇంత మంచి సినిమాను థియేటర్‌లో ఎలా మిస్ అయ్యామంటూ కామెంట్లు పెట్టారు. అయితే తాజాగా ఈ చిత్రం రీ రిలీజ్ అయిన విషయం తెలిసిందే. హిందీ భాషలో రీ రిలీజ్ అవ్వగా.. రీ రిలీజ్ అయిన సినిమాలలో సరికొత్త రికార్డును సృష్టించింది. సెప్టెంబరు 13న మళ్లీ ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'తుంబాడ్' మొదటి వారమే కలెక్షన్ల సునామీ సృష్టించింది. ఫస్ట్ వీకే ఏకంగా రూ. 13 కోట్లు వసూళ్లను సాధించింది. ఇక రెండో వారం రూ.12 కోట్లు మూడో వారం రూ.4 కోట్ల వసూళ్లను రాబట్టి.. మొత్తం ఇప్పటివరకు రూ.35 కోట్ల వసూళ్లను రాబట్టింది.




# ప్రతి అమ్మాయికి అలాంటి బ్రదర్ ఉండాలి

అలియా భట్ హీరోయిన్‌గా నటించిన జిగ్రా మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్ పార్క్ హయత్ హోటల్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు అలియా భట్, సమంత, రానా దగ్గుబాటి, త్రివిక్రమ్ శ్రీనివాస్ , రాహుల్ రవీంద్రన్ వేదాంగ్ రైనాలు హాజరయ్యారు. ఈ క్రమంలో సమంత మాట్లాడుతూ హీరోయిన్స్‌గా ఎంతో బాధ్యత ఉంటుందని, ప్రతి అమ్మాయి కథలో వారే హీరోలు అని అన్నారు. చాలా రోజుల తర్వాత మీ ముందుకు వచ్చానని పేర్కొన్న ఆమె జిగ్రా మూవీ పెద్ద బ్లాక్ బస్టర్ కావాలని కోరుకుంటున్నానన్నారు. ఇక ప్రతి అమ్మాయికి రానా లాంటి బ్రదర్ ఉండాలి అని ఆమె కామెంట్ చేయగా దానికి రానా థంబ్ సింబల్ చూపారు. ఇక తెలుగు ప్రేక్షకులే నా ఫ్యామిలీ అని మరోసారి సమంత చెప్పుకొచ్చింది. అయితే ఆసక్తికర అంశం ఏంటంటే సమంతపై త్రివిక్రమ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఏ మాయ చేశావే నుంచే సమంత హీరో అని సమంతకు వేరే శక్తి అక్కర్లేదు, సమంతనే ఓ శక్తి అయిన్ అన్నారు. సమంత ముంబయిలోనే కాకుండా హైదరాబాద్ అప్పుడప్పుడు కూడా రండి, మీరు చేయడం లేదని మేం రాయడం లేదు, మీరు నటిస్తానంటే మేం రాస్తాం అని అన్నారు. అత్తారింటికి దారేది లాగా సమంత కోసం, హైదరాబాద్‌కు రావడానికి దారేది అనాలేమో సమంత రావాలని సోషల్ మీడియాలో ట్రెండ్ చేయాలి అని త్రివిక్రమ్ పేర్కొన్నారు.

# నేషనల్ అవార్డ్స్ ఈవెంట్








## అవార్డులు అందుకున్న కార్తికేయ 2 టీం, నిత్యమీనన్, రిషబ్ శెట్టి

70వ జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో ఉత్తమ ప్రాంతీయ చిత్రం తెలుగు విభాగంలో కార్తికేయ 2 ఎంపికైన విషయం తెలిసిందే. మంగళవారం ఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. కార్తికేయ 2 డైరెక్టర్ చందూమొండేటి, నిర్మాత అభిషేక్ అగర్వాల్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డును స్వీకరించారు. మరోవైపు సినిమాకు(తిరు)గాను నిత్యమీనన్ ఉత్తమ నటిగా అవార్డు అందుకుంది. నేషనల్ అవార్డు అందుకోవడం అద్భుతమైన అనుభూతి అందిస్తుందని.. కళాకారులుగా మన జీవితంలో ఇది చాలా ముఖ్యమైన క్షణం.. అని చెప్పింది నిత్య మీనన్. మరోవైపు కాంతార సినిమాకు గాను ఉత్తమ నటుడిగా యాక్టర్ కమ్ డైరెక్టర్ రిషబ్ శెట్టి పురస్కారాన్ని అందుకున్నాడు. పొన్నియన్ సెల్వన్ పార్టు 1కు ఉత్తమ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ విభాగంలో ఏఆర్ రెహమాన్, డైరెక్టర్ మణిరత్నం (ఉత్తమ తమిళ చిత్రం) అవార్డును అందుకున్నారు.

# 'పుష్ప ది రూల్' ఫస్ట్ ఆఫ్ లాక్‌డ్

మరో రెండు నెలల్లో 'పుష్ప' సందడి మొదలు కానున్న విషయం తెలిసిందే. టాలీవుడ్‌తో పాటు పాన్ ఇండియా వైడ్‌గా ఎదురు చూస్తున్న మోస్ట్ అవైటెడ్ చిత్రం 'పుష్ప ది రూల్'. సుకుమార్, అల్లు అర్జున్ కాంబోలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం పుష్ప ది రైజ్ చిత్రానికి సీక్వెల్‌గా ఈ మూవీ రాబోతుంది. ఈ సినిమా డిసెంబర్ 06న ప్రేక్షకుల ముందుకు రానుండగా.. ఇప్పటినుంచే ఫ్యాన్స్ ఈ సినిమా ఎలా ఉండబోతుందని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ మూవీకి సంబంధించి సాలిడ్ అప్‌డేట్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ సినిమాకు సంబంధించి ఫస్ట్ ఆఫ్ ఎడిటింగ్ పని అయిపోయి లాక్ అయినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఈ విషయాన్ని తెలుపుతూ.. లాక్‌డ్, లోడెడ్ అంటూ కొత్త పోస్టర్‌ను కూడా పంచుకున్నారు. ప్రస్తుతం క్లైమాక్స్ షూటింగ్ జరుపుకుంటుంది ఈ చిత్రం. ఇక క్లైమాక్స్ అనంతరం శరవేగంగా రెండో భాగం పోస్ట్ ప్రొడక్షన్ పనులు స్టార్ట్ చేయబోతున్నట్లు తెలిపింది. సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో రష్మిక కథానాయికగా నటిస్తుండగా ఫహద్ ఫాజిల్, సునీల్, అనసూయ, జగదీశ్ ప్రతాప్, ధనుంజయ కీలక పాత్రలు పోషిస్తున్నారు. రూ.500 కోట్ల భారీ బడ్జెట్‌తో మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999